RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 16 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 196



## డియస్పీ కార్యాలయంలో అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

2లో

# అమరవీరుల త్యాగాల తోనే స్వతంత్ర ఫలాలు

**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**







అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 15) : ఎందరో త్యాగమూర్తులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటం చేశారని, వారిత్యాగ ఫలమే నేటి స్వతంత్ర ఫలమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి దేశం పట్ల దేశ విధానాల పట్ల గౌరవంగా ఉండాలని కోరారు. నేడు దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకు వెళ్తుందని,మనందరం దేశాభివృద్ధికి కృషి చేయాలి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మౌలాలి,కౌన్సిలర్ కొండయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, ఇబ్రహీం చిలకపాటి చెన్నయ్య, బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో....

పట్టణంలోని జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కందుల రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా

2లో

# స్వాతంత్ర్య వీరుల త్యాగాలను స్మరించాలి



**- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**

అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 15) : భారత దేశ 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగధనులెందరో తమ ఆస్తులను,ధన, ప్రాణాలను ఫణంగా పెట్టి స్వాతంత్ర్య సమరంలో వీరోచిత పోరాటం చేసి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యతగా భావించాలన్నారు. జాతీయత, దేశభక్తి స్పూర్తితోరాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నప్పుడు, పౌరులుగా వైకాపా కార్యకర్తలుగా రాజ్యాంగ విలువలను కాపాడడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, జడ్పీటీసీ నారు బాపన్ రెడ్డి, ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, మాజీ ఎయంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు కౌన్సిలర్ లు, మహిళా నాయకులు పోరుమామిళ్ళ విజయలక్ష్మి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తి భావి తరాలకు తెలపాలి

**- జిల్లా 6వ అదనపు న్యాయమూర్తి శుభవాణి**



అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 15) : ఎందరో త్యాగమూర్తులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేసి స్వాతంత్ర్యం తెచ్చారని,వారి త్యాగ నిరతి భావి తరాలకు తెలపాల్సిన బాధ్యత మనపై ఉందని జిల్లా 6వ అదనపు న్యాయమూర్తి శుభవాణి పేర్కొన్నారు. గురువారం కోర్ట్ భవన సముదాయము లో న్యాయవాదులు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆరవ అదనపు జిల్లా

2లో

# దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగష్టు 15) : అధికారులు , ఉద్యోగులు దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలి అని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో రాహుల్ మీనా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78వస్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని జాతీయ స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర భారత దేశంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించిన మన దేశ నాయకులకు, స్వతంత్రం కోసం పోరాడి అసువులు బాసిన త్యాగమూర్తులకు మనం రుణపడి ఉండాలన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డియస్పీ కార్యాలయంలో అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 15) : పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. డీఎస్పీ బాలసుంద్రరావు జాతీయ జెండాను ఎగురవేసి, త్యాగమూర్తుల సేవలను కొనియాడారు. పోలీసులు గౌరవ వందనం చేయగా డి.ఎస్.పి జెండా ఎగురవేసి సెల్యూట్ చేశారు. కార్యక్రమంలో మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, టౌన్ ఎస్ఐ అబ్దుల్ రెహమాన్, గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల తోనే స్వతంత్ర ఫలాలు

మొదటి పేజి తరువాయి

జండా ఎగురవేసి దేశంలో స్వాతంత్ర ఉద్యమం కోసం పోరాడి అసువులు బాసిన త్యాగమూర్తుల జీవితాలను గుర్తు చేశారు. ఎందరో మహానుభావులు, వారి ప్రాణాలను ఫణంగా పెట్టి మనకు స్వాతంత్ర్యం ఇచ్చారని, ఆ స్వాతంత్ర్యాన్ని వృధా చేయకుండా భావితరాలకు మంచి భవిష్యత్తును అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పలువురు ఉపాధ్యాయులు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తి భావి తరాలకు తెలపాలి

మొదటి పేజి తరువాయి

న్యాయమూర్తి యం. శుభవాణి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాల వారికి అందాలని అన్నారు. సమన్యాయం అమలైనపుడే స్వాతంత్ర్యానికి విలువ ఉంటుంది అని అన్నారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మం వైపు నిలబడి భవిష్యత్ తరాలకు స్ఫూర్తి గా జీవించాలి




అగ్ని న్యూస్,రాచర్ల ( ఆగస్టు15): మండల కేంద్రము లో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలు ఎన్ డి ఎ కూటమి నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా నాయకులు డాక్టర్ ఆకుల నగేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీనిగే రాజ గోపాల్ రెడ్డి 78 వ స్వాతంత్ర దినోత్సవం యెన్నో త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్రం వచ్చిందని ధర్మం వైపు నిలబడి భవిష్యత్ తరాలకు మీరు స్ఫూర్తి గా జీవించాలని కోరారు. అలాగే జిల్లా కిసాన్ మోర్చ మురళీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వనరులను కాపాడి భవిషత్ తరాలకు ఏదైనా మనం ఇవాలి అంటే మంచి కెమికల్ లేని వ్యవసాయం ద్వారా భూమిని ఇవ్వాలని చూచించారు.అలాగే మండల సీనియర్ నాయకులు పులి నారాయణ మాట్లాడుతూ భవిషత్ లో మంచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే లక్ష్య సాధన దిశగా చదువుల తల్లిని మనం సాధించుకోవాలని సూచించారు.డాక్టర్ ఆకుల నగేష్ వారి సహకారం తో 600 మంది విద్యార్థినులకు జాతీయ జెండాలు, స్వీట్స్ పంపిణీ చేశారు
ఈ కార్యక్రమం లో మండల కమిటి వేణుగోపాల్ రెడ్డి, రవీంద్ర, శ్రీకాంత్ రెడ్డి, నారాయణ్ రెడ్డి,కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన చైర్మన్ చిర్లంచర్ల

అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 15) : మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర్య వేడుకలు ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలతో ఈ స్వతంత్ర్య ఫలాలు లభించాయని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కమిషనర్ కిరణ్, డి ఈ సుభాని తో పాటు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో జాతీయ జెండా పండుగ




అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 15) : పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మార్కాపురం జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం చేసుకునే ఈ పండుగ మనకు రావడానికి ఎందరో మహానుభావులు వారి జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఆగష్టు 15): పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉప తహసిల్దార్ ఉప్పలపాటి విజయభాస్కర్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది. పోలీస్ సిబ్బంది,డీలర్ల సంఘం అధ్యక్షుడు షేక్ ఖాసిం పీరా, గుర్రం కృష్ణ, షేక్ మునాఫ్, గుంటి అచ్చయ్య, సుబ్బయ్య, మంత్రు నాయక్ పాల్గొన్నారు

# దేశాభివృద్ధికి పాత్రికేయులు కృషి చేయాలి

## - సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



- ప్రెస్ క్లబ్ లో జాతీయ జెండా ఎగర వేసిన సబ్ కలెక్టర్

అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 15) : మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, పట్టణంలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేసి పాత్రికేయులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ సర్వతోభివృద్ధి కోసం మనం ఏమి చేయాలో అది చేయడమే దేశభక్తి అని పేర్కొన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అని, అభివృద్ధి పథకాలను ప్రజలకు సవివరంగా అందేల పాత్రికేయులు కృషి చేయాలన్నారు భవిష్యత్తులో మరింత దృఢమైన దేశాన్ని నిర్మించుకునేందుకు పాత్రికేయులు తమ పాత్రను సక్రమంగా పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, అధ్యక్షులు మోహన్ రెడ్డి, కార్యదర్శి వెన్నా వెంకటేశ్వరరెడ్డి, కోశాధికారి గిరి, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# 150 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ




అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగస్టు15): పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను 15 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలను పాఠశాల డైరెక్టర్ ల బృందం ప్రారంభించిన పట్టణంలోకి విజయవంతంగా నడిపించారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశ నాయకులు వేషధారణలతో ఉన్న చిన్నారులు స్పెషల్ పోలీస్ కార్ప్స్ కాడేట్, 700 మంది హై స్కూల్ విద్యార్థులు 100 మంది సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# గాంధీ పార్కులో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు15): పట్టణంలోని గాంధీ పార్కు నందు శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలనునిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రావణి హాస్పిటల్ జూనియర్ డాక్టర్ శైలజా రెడ్డి, రెడ్డి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి లు హాజరై త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశం కోసం పోరాడి స్వాతంత్ర్యం సాధించిన నాయకులను గుర్తు చేసుకున్నారు. అనంతరం జండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న భారత పౌరులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణి హాస్పిటల్స్ సిబ్బంది, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వీరుల త్యాగాలను స్మరిద్దాం





- ప్రధానోపాధ్యాయులు ఎం తిరుపతి రెడ్డి

అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు15): దేశ 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మార్కాపురం మండలం దరిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సంపంగుల సుబ్బారావు, వైస్ చైర్మన్ నాగలక్ష్మి లు జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ త్యాగధనులెందరో తమ ఆస్తులను, ధన, ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్ర్య సమరంలో వీరోచిత పోరాటం చేసి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యతగా భావించాలన్నారు. జాతీయత, దేశభక్తి స్ఫూర్తితోరాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నప్పుడు, పౌరులుగా విద్యార్థులు బాధ్యతగా చదువుకొని దేశం కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాసి పాఠశాల శ్రేయోభిలాషి గడిచిన పదో తరగతి పరీక్షలలో ప్రథమ ద్వితీయ స్థానాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జవ్వాజి రాఘవరెడ్డి 5000 రూపాయలు నగదును విద్యార్థులకు బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రామంలో పాఠశాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నా శుభ ఆశీస్సులు అని ఇంకా బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది జాతీయ సమైక్యతను చాటి చెప్పే విధంగా విద్యార్థులు స్కిప్టు ను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన ప్రధాన ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఇటీవల కాలంలో పాఠశాల యాజమాన్యం కమిటీ ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన గుమ్మా నాగార్జున,జవ్వాజి రాఘవ రెడ్డి ల ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి , ఎంపీటీసీ కవలకుంట్ల పేతురు విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశ సరిహద్దు భద్రతలో జవాన్ల సేవలు నిరుపమానం




**- అమర జవాన్ల స్మారక స్థూప ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే అన్నా**

అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు15): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో అమర జవాన్ల స్మారక స్థూప ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని అమర జవాన్లకు జోహార్లు అర్పించారు. వారి త్యాగాలే ఆధారంగా నేటి తరం, భావితరం భద్రంగా ఉందన్నారు. సైనిక,మాజీ సైనిక కుటుంబాలకు, అమర జవాన్ల కుటుంబాలకు ప్రభుత్వాలు ఎంత మేలు చేసినా వారి రుణం తీర్చు కోలేనిదన్నారు. సైనికుల సేవలను పౌర సమాజం ఇప్పటికంటే ఇంకా ఎక్కువగా గుర్తించి ఆదరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికులు, అమర జవాన్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ లో భారీ చేరికలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు15): పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో జిల్లా అధ్యక్షులు పీ వి శివా రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి సమక్షంలో విజయవాడ భారతీయ జనతా పార్టీ ఆఫీస్ లో గిద్దలూరు అసెంబ్లీ చెందిన వై ఎస్ ఆర్ పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. షేక్ మస్తాన్ వలి (కో ఆప్షన్ మెంబర్ గిద్దలూరు మున్సిపాలిటీ),బిలావత్ అంజి నాయక్ ( సర్పంచ్ దిగువమెట్ట గ్రామము), డి. మంత్రి నాయక్(వై ఎస్ ఆర్ పార్టీ దిగువ మెట్ట), పాలుగుల్ల అనసూయమ్మ (ఆంజనేయ స్వామి టెంపుల్ ధర్మకర్త), ఎన్. రాజశేఖర్ ( హీరో హెూండా షో రూమ్ మేనేజర్ గిద్దలూరు), సి హెచ్ పీరయ్య గౌడ్ (మాజీ వార్డు మెంబర్ కె ఎన్ పల్లి),ఎన్ భాస్కర్ (10 వార్డు వై సీ పీ నాయకులు గిద్దలూరు), ఎ జనార్ధన్(సోషల్ మీడియా ఇంఛార్జి గిద్దలూరు అసెంబ్లీ ఇంఛార్జి), ఐ నాగేంద్ర నాయక్(వై సీ పీ నాయకులు దిగువ మెట్ట), పి భీమా నాయక్(వై సీ పీ నాయకులు దిగువ మెట్ట తాండా), జి సుబ్బా రెడ్డి (వై సీ పీ నాయకులు గిద్దలూరు టౌన్), వై కిశోర్ ( వై సీ పీ నాయకులు గిద్దలూరు), వై కిశోర్( వై సీ పీ నాయకులు గిద్దలూరు) పార్టీ లో చేరారు.

## శ్రీ కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం (ఆగస్టు15): ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు మన ప్రాంతానికి చెందిన కందుల ఓబుల రెడ్డిని స్మరించుకుంటూ  ఓబుల రెడ్డి హాస్పిటల్ నందు ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.మాజీ మంత్రి కూడా అయిన ఓబుల రెడ్డి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పదంలో నడిపించారుఓబుల రెడ్డి పేరు మీద  హాస్పిటల్ నిర్మించి నిరుపేదలకు  సేవ చేస్తూ , ఎమర్జెన్సీ, అత్యవసర వైద్య విభాగాల్లో సేవలందిస్తున్న చైర్మన్ డాక్టర్ కందుల గౌతమ్ నాగి రెడ్డిని పలువురు వ్యక్తులు అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా  ఎస్ వి కె పి కాలేజీ  రిటైర్డ్ ప్రిన్సిపాల్, ప్రస్తుత రీడింగ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాల సుబ్బారావు, ఆత్మీయ అతిథిగా  కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ నందు గర్భిణీ మరియు స్త్రీల వైద్య విభాగాధిపతి,రిటైర్డ్ గవర్నమెంట్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి నారాయణ లు పాల్గొని పలువురు వక్తలు ప్రసంగించారు.స్వాతంత్ర్యాన్ని నిరుపయోగం కాకుండా , యువత పెడ దారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియ చేసారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరోగ్య సూత్రాలు చెప్పారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి సిబ్బంది అందరికి అభినందనలు తెలియచేసారు .

## మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం



**- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్టు15): స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను వదిలిన మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పట్టణంలోని ఆయన కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఎందరో మహానుభావులు త్యాగ ఫలితం మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయులను గుర్తు చేసుకుంటూ  కుల మత ప్రాంత భేదాలు లేకుండా దేశ అభివృద్ధికి పాటుపడదామన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇజ్రాయిల్ పేటలో హెూసన్న ప్రార్థన మందిరంలో జరిగిన వేడుకలలో సైతం ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైఎస్ఆర్సిపి నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, నాయకులు జబీబుల్లా తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా తెదేపా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగస్టు15):దేశ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి,జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ బ్రిటీష్ వారి నిరంకుశ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహానీయులు ఉద్యమ పోరాటాలు చేసి భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, ఆ పోరాటాల ఫలితంగానే మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవించ గలుగుతున్నామని, భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర సమర యోధులను నిత్యం స్మరించు కోవాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లూరి కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, జిల్లా కార్యదర్శులు కేసన శేషమ్మ, సంగా తిరుపతిరావు, జిల్లా కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి టి.అనంతమ్మ, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ముvvా శివ, బ్రహ్మయ్య, పవన్, బాబు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ అగ్రికల్చర్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు15): 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ ఎస్ అగ్రికల్చర్, హార్టికల్చర్ కళాశాలలో జెండా వందన కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ ఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన భారతదేశ వ్యవసాయ రంగంలో అనేకమైనటువంటి విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని భవిష్యత్ తరాల్లో మన యొక్క ఆర్థిక మూలాల్లో వ్యవసాయం యొక్క ప్రాధాన్యత ఎంతో ఉంటుందని అందుకొరకు అగ్రికల్చర్, హార్టికల్చర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగస్తులు కావాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా వ్యవసాయ రంగంలో వినూత్నంగా అనేకమైన ఆవిష్కరణలు జరుగుతూ ఉన్నాయని వీటి ద్వారా ప్రపంచంలోనే వ్యవసాయ రంగానికి సంబంధించి అన్ని దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ వి ఎస్ కే రెడ్డి ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్ బ్రహ్మ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సారే జహాసే అచ్ఛా హిందూస్తాన్ హమారా






అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్టు15): మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తర్లుపాడు గ్రామంలో గల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జయ వర్ధన్, తర్లుపాడు పోలీస్ స్టేషన్లో ఎస్సై వేముల సుధాకర్, విద్య వనరుల శాఖ కార్యాలయంలో ఎమ్ ఈ ఓ సుజాత, సూరెడ్డి భూలక్ష్మి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏఓ వెంకటేశ్వర్లు జెండా ఎగర వేసి స్వాతంత్ర దినోత్సవం గొప్పతనం స్వాతంత్ర్యం రావటానికి ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలతో బ్రిటీష్ దాస్య శృంఖలాలనుండి విముక్తి కలిగిందని తెలిపారు. తర్లుపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 300 అడుగుల జాతీయ జెండాతో ప్రధానోపాధ్యాయులు ఎమ్ సుధాకర్ బాబు, ఉపాధ్యాయ బృందం, గ్రామములో విద్యార్థులు దేశభక్తి నినాదాలతో జాతీయ జెండాను ప్రదర్శించారు.అనంతరం పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ వెన్న రాజారాం రెడ్డి జెండాను ఎగరవేశారు. విద్యార్థులు ఆటపాటల నృత్యాలతో అలరించారు. తర్లుపాడు సచివాలయంలో సర్పంచ్ పల్లెపోగు వరాలు జాతీయ జెండా ను ఎగరవేశారు.

## జిల్లా వైసీపీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగస్టు15) : జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకాశం జిల్లా అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్ రెడ్డి, మాజీ వాల్మీకి బోయ కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న గృహ నిర్మాణ శాఖ ఈ ఈ



అగ్ని న్యూస్, మార్కాపురం ( ఆగస్టు15): గృహ నిర్మాణ సంస్థలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా చేతుల మీదుగా మార్కాపురం గృహ నిర్మాణ శాఖ కార్య నిర్వాహక ఇంజినీర్ వి.దాశరథి శర్మ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భముగా డీ ఈ లు ఏ పవన్ కుమార్, ఖదీర్ భాష, సురేష్ బాబు, సహాయ ఇంజినీర్లు, కంప్యూటర్ ఆపరేటర్ లు హరిప్రసాద్, వెంకటరావు, రంజిత్ లు అభినందించారు.

# ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగమే నేటి మన స్వేచ్ఛ



## - జడ్ పి పాఠశాల స్వాతంత్ర్య వేడుకలలో ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్టు15): పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ పి సి విద్యార్థులు ఎరిక్షన్ బాబు కు ఘన స్వాగతం పలికారు. పాఠశాల చైర్మన్ పఠాన్ రసూల్ ఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు భోజన ప్లేట్లు, వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను ఉపాధ్యాయులు బోధిస్తారని అందుకే మొదటగా గురువును గౌరవించడం అలవర్చుకోవాలని, ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత మార్గంలో ప్రయాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగమే ప్రజలందరూ స్వేచ్ఛగా తిరుగుతున్నారని గుర్తు చేశారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి , టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, ఎన్ సి సి కమాండెంట్ సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

## - గిద్దలూరు వైసీపీ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేసిన కుందూరు



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 15): 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న వైసీపీ కార్యాలయ ప్రాంగణంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం జాతీయ నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ గీతం జన గణమన ఆలపించారు.స్వాతంత్ర్యపు సమరయోధుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడచి దేశాభివృద్ధికి కృషి చేయాలని నాగార్జున రెడ్డి పిలుపు నిచ్చారు.వీరుల ప్రాణ త్యాగాలతో నిర్మించబడిన మన భారత దేశం మహోజ్వలంగా ఎదగాలని ఆకాంక్షించారు.స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కి,సామాజిక పరంగానూ, విద్యాపరంగాను అభివృద్ధి చెందాలన్నారు.గ్రామ గ్రామాన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుచుండడం మంచిపరిణామమన్నారు.గిద్దలూరు నియోజక వర్గ ప్రజలకు నాగార్జున రెడ్డి 78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంతులు
మెన్స్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# రెప రెపలాడిన జాతీయ జెండా






## - ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఆగస్టు15):మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆయా శాఖల అధికారులు, నాయకుల చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో, ఐకెపీ కార్యాలయంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజుకుమార్, తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శైలేంద్ర కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ. సైదులు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాసులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో డాక్టర్ రవి తో పాటు వివిధ కార్యాలయాలలో ఆయా అధికారుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజుకుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల వీర మరణాలతో భారతదేశానికి నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం నుండి విముక్తి లభించిందన్నారు. వై డి పాడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బలుసు పాటి లుదియా నాగరాజు, బీ.చేర్లో పల్లె ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసుల రెడ్డి, తోకపల్లె లో ఎంఈఓ శ్రీనివాసులు, తంగిరాలపల్లె లో లింగాల అబ్రహం పాల్గొని జాతీయ జెండా ఎగరేశారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth

16 శుక్రవారం, ఆగష్టు 2024



## స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ ఆఖరి ఘట్టం పాత్రలో నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు15): మండలంలోని ముళ్లపాడు గ్రామంలో ఉన్న గంజి భద్రయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆఖరి ఘట్టం పాత్రను నటన ద్వారా ప్రదర్శించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద ఉరికంభమెక్కే పాత్ర వేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, సంఘసేవకులు బి యస్ నారాయణరెడ్డి తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా ఈ పాత్ర పోషించామని తెలిపారు. అవకాశం కల్పించినందుకు స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా లక్ష్మీదేవి దానపరుడు గంజి వీరయ్య అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు స్కూల్ చైర్మన్ లు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి




అగ్ని న్యూస్,గిద్దలూరు ( ఆగస్టు15):78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గిద్దలూరు మునిసిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమం లో నగర పంచాయతీ అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## త్యాగమూర్తుల బలిదాన ఫలితమే స్వాతంత్ర్యం



### - చెంచు కాలనీలో జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ నాయకులు గుమ్మా రాముడు

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 15) : మండలంలోని కె ఎస్ పల్లె పంచాయితీ లో ఉన్న చెంచు కాలనీలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ నడిబొడ్డున స్కూల్ చైర్మెన్ సి హెచ్ కోటమ్మ జెండాను ఆవిస్కరించారు. అనంతరం బిజెపి కో కన్వీనర్ గుమ్మా రాముడు గ్రామస్తులకు మిఠాయిపంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో మంది త్యాగమూర్తుల బలిదానంతోనే ఈ స్వాతంత్రం వచ్చిందన్నారు. స్వాతంత్ర్య సంగ్రామానికి ముందు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి లాంటి గొప్ప త్యాగమూర్తులు ప్రాణత్యాగం చేయబట్టే మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.ఆయన గిద్దలూరు తాలూకాలోనే సంవత్సరం పాటు యుద్ధం చేశారని అలాగే ఇంటింటికి జెండాలు పంచి ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగిరే విధంగా చేశామన్నారు. చెంచు కాలనీలో నిజమైన పండగ వచ్చిందని కాలనీవాసులు ఆనందంతో పులకరించిపోయారని గుమ్మా రాముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లలితమ్మ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ గౌతమి గోపాల్ రెడ్డి




అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు15): మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దరిమడుగు జనరల్ నందు జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గౌతమి గోపాల్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ దూదేకుల సిద్దయ్య, విద్యా కమిటీ మాజీ చైర్మన్ గుమ్మ గంగరాజు, వైస్ చైర్మన్ దమ్ము రాణి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే ఎర్రయ్య పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులచే బహుమతులు అందజేశారు . ఉపాధ్యాయులు ఏవి నారాయణరావు, ఏ కవిత, ఎస్ నిర్మల, టీ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ప్రశంశాపత్రాలు



అగ్ని న్యూస్, దోర్నాల (ఆగష్టు 15): విద్యావేత్త, రచయిత, విశ్రాంత ఉప సంచాలకులు డా.అన్నపురెడ్డి వీరారెడ్డి తన తల్లిదండ్రులు అన్నపురెడ్డి చిన్న వీరారెడ్డి -సాలమ్మ ల పేర్ల మీద స్వగ్రామం బొమ్మలాపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2024 లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ , ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన ముత్తలూరి తేజ అపర్ణ, కుసుమాల మౌనిక, బేతం షెబరాణి లకు 10 వేల రూపాయల నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రతి సంవత్సరం ఈప్రతిభా పురస్కారాలను కొనసాగించడం జరుగుతుందని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి మార్కులు పొందాలని కోరారు.78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మీబాయి అధ్యక్షత వహించగా విద్యా కమిటీ చైర్మన్ గంజి చెన్నారెడ్డి, వైస్ చైర్మన్ సింగా మార్తమ్మ గ్రామపెద్దలు అమిరెడ్డి లక్ష్మీ రెడ్డి, రామిరెడ్డి, వేంకటేశ్వర రెడ్డి మున్నగు వారు పాల్గొన్నారు.ముందుగా పతాకావిష్కరణ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రమశిక్షణతో నిర్వహించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్ యర్రగొండపాలెం,(ఆగస్టు15): మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సిద్ధి కోసం త్యాగం చేసిన వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశ అభివృద్ధికి కృషి చేద్దామని ఎంపీపీ కోరారు. అనంతరం జండా ఆవిష్కరణ చేపట్టారు. ముందుగా పట్టణంలోని రెయిన్బో పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)